RNI NO APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక The Voice of Telangana




వెల : 1 పేజీలు: 4 ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, నల్గొండ, సూర్యాపేట, కరీంనగర్ గురువారం 21 నవంబర్, 2024

## డబుల్ బెడ్రూం ఇళ్లకు మరమ్మత్తులు చేపట్టాలి.

### కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలి

### సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు



**బోనకల్ నవంబర్ 20(తెలంగాణ వాణి ప్రతినిధి )**

డబుల్ బెడ్రూం ఇళ్లకు ప్రభుత్వం తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని రావినూతల డబుల్ బెడ్రూం ఇళ్ల కాలనీని బుధవారం పరిశీలించారు. ఇళ్లలో నివాసముంటున్న లబ్దిదారులను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ రావినూతల గ్రామంలో లబ్దిదారులకు ఇచ్చిన 20 డబుల్ బెడ్రూం ఇళ్లు స్లాబ్లు పగుళ్ళు, గోడలకు నెర్రలు వచ్చి ప్రమాదకరంగా మారాయని ఆరోపించారు. వర్షపు నీరు స్లాబ్ ల నుంచి లీకు అవుతూ ఫ్యాన్లు కాలిపోవడంతో పాటు, గోడలకు విద్యుత్ సరఫరా అవుతుందని తెలిపారు. పునాదులు, గోడలు, స్లాబ్ లలో సరిపడ సిమెంట్ కలపకుండా రాయి దుబ్బను కలిపి, నాణ్యత లేకుండా నిర్మాణాలు చేశారని అన్నారు. డబుల్ బెడ్రూం ఇళ్లు స్లాబ్ లకు పగుళ్లు వచ్చి కూలుతున్నాయని, స్లాబ్ లను తీసి నూతనంగా స్లాబ్ లను వేయించాలని ప్రభుత్వాన్ని కోరారు. డబుల్ బెడ్రూం కాలనీ వాసులు బిక్కు బిక్కుమంటూ నిత్యం ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకొని బ్రతుకుతున్నారని అన్నారు. డబుల్ బెడ్రూం ఇళ్లను పర్యవేక్షించిన అధికారులపై, కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం మరమ్మత్తులు చేపట్టడంతో పాటు మౌళిక వసతులు కల్పించి డబుల్ బెడ్రూం ఇళ్ల వాసుల ప్రాణాలను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహయ కార్యదర్శి ఆకెన పవన్, సిపిఐ యూత్ నాయకులు గుంపుల మనీష్, కాలనీ వాసులు పటాన్ ముజ్మెన్నీ, తాళ్లూరి భవాని, బాణాల వెంకటరమణ, ఏసుపాదం తదితరులు పాల్గొన్నారు.

## నవ్య జిరాక్స్ సెంటర్ ప్రారంభం

**బోనకల్ నవంబర్ 20(తెలంగాణ వాణి ప్రతినిధి )**




బోనకల్ మండల కేంద్రంలోని స్థానిక రైల్వే గేటు ప్రక్కన ఉన్నటు వంటి సిఐటియు ఆఫీసు నందు నవ్య జిరాక్స్ సెంటర్ మరియు లామినేషన్ కేంద్రాన్ని మాజీ వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్ మరియు సిఐటియు మండల కన్వీనర్ బోయినపల్లి వీరబాబు కలిసి ప్రారంభించారు. జిరాక్స్ సెంటర్ ఓనర్ ఉప్పర శ్రీను మాట్లాడుతూ బోనకల్ మరియు పరిసర ప్రాంత ప్రజలు ఈ జిరాక్స్ మరియు లామినేషన్ సెంటర్ ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ నెంబర్ తెల్లాకుల శ్రీనివాస్ రావు, ఎమ్మార్పీఎస్ నాయకులు తాటికొండ వెంకట రత్నం, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు రావట్ల వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో ఒకే ఎన్నిక విధానం వద్దు




### రాష్ట్రంలో అర్హులైన నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలి

### డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్.బషీరుద్దీన్

**తిరుమలయపాలెం నవంబర్ 20(తెలంగాణ వాణి ప్రతినిధి )**

దేశంలో ఒకే ఎన్నిక విధానం తీసుకురావడం వల్ల మతరాజ్యంగా మారుతున్న తప్ప ఏ ఉపయోగం లేదని అందుకే దేశంలో ఒకే ఎన్నిక అవసరం లేదని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్. బషీరుద్దీన్ అన్నారు. స్థానిక తిరుమలాయపాలెం గజ్జల వెంకటయ్య భవనంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు దిండు మంగపతి అధ్యక్షులు జరిగిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ దేశంలో ఒకే ఎన్నిక విధానం తీసుకొచ్చి ఖర్చులు తగ్గిస్తామని చెబుతున్న బిజెపి ఆర్ఎస్ఎస్ విధానం సరైంది కాదు అని ఆయన అన్నారు. ఖర్చు తగ్గించాలంటే అనేక రంగాల్లో వృధాగా పోతున్న వాటిని తగ్గించాలని, కార్పొరేట్ శక్తులకు ప్రభుత్వాలు ఇస్తున్న రాయితీలు, సహజ వనరులు అప్పగింత లాంటి వాటిని అరికడితే సరిపోతుందని సందర్భంగా అన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో జరుగుతున్న ఎన్నికల విధానంలో మార్పులు ఎందుకని అని ప్రశ్నించారు. బిజెపి ఆర్ఎస్ఎస్ కావాలనే మత రాజ్యాంగ మార్చే దాని కోసం ఒక ఎనక పద్ధతి తీసుకొస్తున్నాయని, దీనిని అభ్యుదయ వాదులు, ప్రజాతంత్ర వాదులు, విద్యార్థులు యువకులు ప్రజలు అందరు వ్యతిరేకించాలని ఆయన సందర్భంగా అన్నారు. దీనిని వ్యతిరేకించడమే నిజమైన దేశభక్తి అని ఆయన గుర్తు చేశారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి దాసరి మహేందర్, మండల నాయకులు నాగాటి సురేష్, దోనేపల్లి వినయ్, వెంకటేష్, జానీ మియా, గోపి, రాజశేఖర్ పాల్గొన్నారు.

## సమత సైనిక్ దళ్ 100 సంవత్సరాల వేడుకను జయప్రదం చేయండి

**మధిర నవంబర్ 20(తెలంగాణ వాణి ప్రతినిధి**

సమతా సైనిక్ దళ్ జాతీయ కమిటీ ఆదేశాల మేరకు 26 నవంబర్ 2024 నా రాజ్యాంగ ఆమోద దినోత్సవ కార్యక్రమము %ఈ% సమతా సైనికులు స్థాపించి వంద సంవత్సరాలు అయిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాజధాని అయిన విజయవాడ నగరంలో గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు కార్యక్రమం జరుగును.

ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులు సమతా సైనిక్ దళ్ జాతీయ కమిటీ ఉమేష్ సింగ్ గౌతమ్, జాతీయ ముఖ్య పోషకులు జాతీయ అధ్యక్షులు అశోక్ సాగర్, యాస్పాల్ సింగ్,జాతీయ ఉపాధ్యక్షులు రాజ్ కుమార్ గౌతమ్, జాతీయ కోశాధికారి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ, రైలు పోక భాస్కర రావు,మేకల విజయలక్ష్మి, నేషనల్ సెక్రెటరీ అండ్ సౌత్ ఇండియా ఇన్చార్జ్, ఏసు పోగు నాగేశ్వరరావు సమతా సైనిక్ దళ్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ అధ్యక్షుడు,పాపగంటి సుధాకర్ఎస్ ఎస్ డి రాష్ట్ర అధ్యక్షులు, నల్లగట్ల హనుమ య ఎస్ ఎస్ డి కృష్ణాజిల్లా అధ్యక్షులు, తోటపల్లి మహేష్ ఎస్ ఎస్ డి రాష్ట్ర సెక్రెటరీ, కరిసే మధు ఎస్ ఎస్ డి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు, కారుపాటి వివిఎన్ ఎస్ ఎస్ డి ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు, చిట్టూరి ప్రభావతి ఎస్ఎస్ డి మహిళా అధ్యక్షురాలు, బుడుగు స్వామియేలు ఎస్ ఎస్ డి రాష్ట్ర కమిటీ సభ్యులు, గుడిమెట్ల పద్మ ఎస్ ఎస్ డి మండల అధ్యక్షురాలు,గొర్రెపాటి మరియమ్మ ఎస్ ఎస్ డి మహిళా ఉపాధ్యక్షులు, నారాపొంగు సైదులు ఎస్ ఎస్ డి ఖమ్మం జిల్లా అధ్యక్షులు,ఇరుగు జానేసు ఎస్ ఎస్ డి బోనకల్ మండల అధ్యక్షులు, మొండితోక స్వాతి ఎస్ ఎస్ డి ఎస్ సి ఆర్గనైజర్, జి అప్పలరాజు సోషలిస్ట్ కూటమి రాష్ట్ర అధ్యక్షులు, ఎస్.కె జాన్ పాషా సోషలిస్ట్ కూటమి రాష్ట్ర ఉపాధ్యక్షులు, పొదిలి వెంకట్రావు సోషలిస్ట్ కూటమి రాష్ట్ర అధికార ప్రతినిధి,మేక విజయలక్ష్మి నేషనల్ సెక్రెటరీ అండ్ సౌత్ ఇండియా




ఇన్ఛార్జి, బోనకల్ ఎస్ ఎస్ డి మండల ఉపాధ్యక్షుడు మంద నాగరాజు, ఎస్ ఎస్ డి మండల కార్యదర్శి మాగి ముఖేష్ తదితరులు పాల్గొంటారు.

# వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు

### అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ

**ఖమ్మం నవంబర్ 20(తెలంగాణ వాణి ప్రతినిధి )**

ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రిలే నిరాహార దీక్షలను మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎలక్షన్‌లో మాట ఇచ్చి సంవత్సరం గడిచిన వికలాంగుల పెన్షన్ 4016 రూపాయలు నుండి 6000 రూపాయలు పెంచాలని డిమాండ్ వితంతువులకు. మరియు ఆసరా పెన్షన్ పెంచలేదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మాట ప్రకారం ఇచ్చిన హామీ ను వెంటనే హామీలు చేసింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాట తప్పిందని గతంలో ఉన్న ప్రభుత్వాలు మాట ఇచ్చి వెంటనే ఒక నెల రోజులు లోపు అమలు చేయడం జరిగింది. కానీ రేవంత్ రెడ్డి మాట తప్పినాడ కావున 26 తారిఖున చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి కి పిలుపునివ్వటంజరిగింది హైదరాబాద్ లో లక్షల మంది ఆసరా పెన్షన్ దారులు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు పాలకితి సీతారాములు,ఖమ్మం జిల్లా అధ్యక్షుడు బొజ్జ జీవరత్నం,అధికార ప్రతినిధి తోటపల్లి నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు ఇనుప ఉపేందర్,ప్రధాన కార్యదర్శి గుడి బండ్ల సురేష్, ఖమ్మం టౌన్ గౌరవ సలహాదారులు వేముల ఉపేంద్ర, మహిళా ఇరుకు భూ లక్ష్మీ,



కొణిజర్ల మండల అధ్యక్షుడు బానోత్ సైదులు, బోనకల్ మండల సాదినేని భద్రయ్య, ఖమ్మం రూరల్ మండల దగ్గుపాటి ఉపేందర్,విద్యార్థి విభాగం అధ్యక్షుడు చేరుకుపల్లి శ్రీను, కాశీ మళ్ళీ వీరాస్వామి, ముదిగొండ మండల నాయకులు వెల్పుల వెంకయ్య,గుంజాలూరి రాంబాబు, తిరుమలాయపాలెం మండల నాయకులు సైదా ఖీ, మల్సూరు, నెలకొండపల్లి మండల నాయకులు లక్ష్మణ్, బజార్, మంగమ్మ కూసుమంచి మండల నాయకులు మల్లిఖార్జున, వీరభద్రం, ఎమ్ఎస్పి జాతీయ నాయకులు ఎపూరి వెంకటేశ్వరరావు, ఎమ్ఎస్పి జిల్లా అధ్యక్షుడు తూరుగంటి అంజయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బచ్చలకూరి వెంకటేశ్వర రావు, ఎమ్ఆర్ పిఎస్ జిల్లా నాయకులు సునీల్, రాము, నూకల నాగేశ్వరరావు, బాకీ శ్రీను, ఉపేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

# ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కి వినతి పత్రం

**మధిర నవంబర్ 20(తెలంగాణ వాణి ప్రతినిధి )**

మధిర మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వెల్లంకి కాంతారావు ఆధ్వర్యంలో మండల ఎమ్ఆర్ఓకి ఉచిత విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు,అనే ఈ 5 డిమాండ్‌లను ప్రజలకు అందించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది . ప్రజలందరికీ కేజీ నుంచి పీజీ వరకు నాణ్యమైన ఉచిత విద్యను అందించాలి.ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత విద్య అందించాలి సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించి ప్రాణాలను కాపాడాలి ప్రతి గ్రామంలో ఆధునిక హాస్పిటల్ నిర్మించాలి. ప్రజలందరికీ చేసుకోవడానికి వారి వారి అర్హతలను బట్టి ఉపాధిని అందించి చేతినిండా గౌరవప్రదమైన పనిని కల్పించాలి తద్వారా వారి ఆర్థిక స్థితిని మెరుగుపరచాలి.అర్హులైన వారందరికీ సాగునీటి సౌకర్యంతో ఒక ఎకరా వ్యవసాయం భూమిని ఇవ్వాలి. అర్హులైన వారందరికీ 200 గజాల



స్థలంలో నాలుగు గదులు ఇళ్లను నిర్మించి ఇవ్వాలి.ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ నాయకురాలు వెల్లంకి అనూష పాల్గొన్నారు.

# న్యూ లక్ష్మీపురంలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం తనిఖీ

### ఆర్డీఓ గరిడే నరసింహారావు

### ఇంటింటి సర్వే త్వరితగతిన పూర్తి చేయాలి

**ముదిగొండ నవంబర్ 20(తెలంగాణ వాణి ప్రతినిధి )**

ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం లో ఉష శ్రీ జిన్నింగ్ మిల్ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆర్డీఓ గరిడే నరసింహారావు ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. పత్తి కొనుగోలు, పత్తి ట్రాన్స్‌పోర్ట్, బిల్లులు తదితర అంశాలపై రైతులతో నేరుగా మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిన్నింగ్ మిల్ నిర్వాహకులు రైతులను రాత్రి సమయంలో ట్రాక్టర్లు వెహికల్స్ బయటే ఉంచుతున్నారని చెప్పడంతో జిన్నింగ్ మిల్ నిర్వాహకులతో మాట్లాడి రైతులకు ఎలాంటి భద్రతా ఇబ్బంది లేకుండా లోపలికి అనుమతించి మద్దతు ధరకి పత్తి కొనుగోలు చేస్తూ..రైతులకు భరోసా కల్పించాలని జిన్నింగ్ మిల్ నిర్వాహకులకు సూచిం చారు.తేమ శాతం పేరుతో ఇబ్బందులు తలెత్తకుండా నిబంధనలు ప్రకారం పూర్తి పారదర్శకంగా ప్రక్రియ కొనసాగించాలని సూచించారు. అనంతరం న్యూ లక్ష్మీపురం గ్రామంలో ఇంటింటి సర్వేలో భాగంగా నేరుగా ఇంటి వద్దకే వెళ్లి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా త్వరితగతిన సర్వే పూర్తి చేయాలని, ఎన్యూమరేటర్లు వివరాలు నమోదు చేయాలని ఈ సందర్భంగా ఆయా ఇళ్లను సందర్శించి కుటుంబ సర్వే నిర్వహణ కోసం అతికించిన స్టిక్కర్లను చూసి,వాటి పై నమోదు చేసిన ఇంటి నెంబరు, ఎన్యూమరేషన్ బ్లాక్, క్రమ సంఖ్య తదితర వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు.సర్వేలో ఏ ఒక్క కుటుంబాన్ని కూడా విడిచి పెట్టవద్దని, అన్ని కుటుంబాలను సమగ్రంగా వివరాలు సేకరణ చేయాలని







ఆర్డీఓ ఎన్యూమరేటర్లను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో ముదిగొండ మండల తహశీల్దార్ సునీత ఎలిజబెత్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ వహీదా సుల్తానా,ప్రసన్న కుమార్,నేలకొండపల్లి మార్కెట్ కమిటీ సెక్రటరీ వి.నాగేశ్వరి,జిన్నింగ్ మిల్ నిర్వాహకులు రమేష్ న్యూ లక్ష్మీపురం గ్రామ పంచాయితీ సెక్రటరీ దేగల.సురేష్ తదితరులు ఉన్నారు.

# స్థానిక కూరగాయల మార్కెట్ సందర్శన: డాక్టర్ తుమ్మల యుగంధర్



**ఖమ్మం నవంబర్ 20(తెలంగాణ వాణి ప్రతినిధి )**

ఖమ్మం స్థానిక కూరగాయల మార్కెట్ ను సందర్శించిన యువ నాయకుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ ఈ సందర్భంగా గత కొన్నేళ్లుగా పడావు పడివున్న కూరగాయల రిఫైనరీ ఛాంబర్ ను పరిశీలించి తక్షణమే స్పందించి అక్కడికక్కడే టెక్నీషియన్స్ తో మాట్లాడి రెండు రోజుల్లో రిపేరు చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. కొంతమంది వ్యాపారస్తులు పార్కింగ్ సమస్యలను యుగంధర్ దృష్టికి తీసుకురాగా రైతులకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని మార్కెట్ కార్యదర్శికి సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి,ఆంజనేయులు తదితర అధికారులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హరీష్ రావు పర్యటనను జయప్రదం చేయండి :లింగాల కమల్ రాజు



**చింతకాని నవంబర్ 20(తెలంగాణ వాణి ప్రతినిధి )**

మధిర నియోజకవర్గంలోని ప్రొద్దుటూరు,లచ్చగూడెం గ్రామాల్లో ఈ నెల 22న మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పర్యటనను జయప్రదం చేయాలని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్,బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు పిలుపునిచ్చారు. ప్రొద్దుటూరు గ్రామంలో ఏర్పాట్లు పరిశీలించిన అనంతరం ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా కమల్ రాజు మాట్లాడుతూ 22న ఉదయం 11 గంటలకు ప్రొద్దుటూరు, లచ్చగూడెం గ్రామాల్లో తన్నీరు హరీష్ రావు పర్యటిస్తారని,ఈ సందర్భంగా పలు రైతు కుటుంబాలను పరామర్శించి, ఇటీవల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య పై అక్రమ కేసు పెట్టి జైలుకు తరలించిన నేపథ్యంలో వారిని పరామర్శించి, కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. అని తెలిపారు. ఈ పర్యటనను బిఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బిఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య మాజీ వైస్ ఎం పి పి గురిజాల హనుమంతు రావు, బొడ్డు వెంకట్రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నతపాఠశాల ,ఆసుపత్రుల అభివృద్ధికి వడివడిగా అడుగులు





ముదిగొండ (తెలంగాణ వాణి ప్రతినిధి )

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశాలతో మరమ్మతులకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న అధికారులు..ప్రతిపాదనలను సిద్ధం చేయ దానికి క్షేత్ర స్థాయిలో పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజినీర్. హెల్త్ సబ్ సెంటర్ మరియు వెటర్నరీ ఆస్పత్రులతో పాటు ఉన్నత పాఠశాల లో సమ స్యలకు ప్రతిపాదనలు సిద్ధం చేసి కొద్ది రోజు ల్లోనే నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభిస్తాం అని చెప్పిన అధికారులు.ఈ కార్యక్రమంలో జిల్లా కాం గ్రెస్ నాయకులు మల్లెల అజయ్,కాకి వీరభద్రం, పరికపల్లి శ్రీహరి,గ్రామపంచాయితీ కార్యదర్శి, పాఠశాలప్రధాన ఉపాధ్యాయులు,ఆరోగ్య శాఖ సిబ్బంది ఉన్నారు.